ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 19-10- 2026 | సంపుటి: 17, సంచిక: 198, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

## నేడు, రేపు.
## ఉభయ జిల్లాల్లో రాష్ట్ర పొంగులేటి పర్యటన

పాలేరు అక్టోబర్ 18(ప్రజా కలం న్యూస్ ) రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సోమ, మంగళవారాల్లో వరుసగా రెండు రోజులు పర్యటిస్తారు. సోమవారం సాయంత్రం 4:30 గంటలకు కూనుమంచి క్యాంప్ కార్యాలయంలో. కూనుమంచి మండల లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం 5:45 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని.. 22వ వార్డు టీఎన్జీవోస్ కాలనీలో గిరిజన సంక్షేమ శాఖ బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మంగళవారం ఉదయం 9:30 గంటల నుంచి.. ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం దేవస్థానంలో, ఆ తర్వాత తక్కెళ్ళపాడు గ్రామంలోని శ్రీ లలితా రాజరాజేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

మధ్యాహ్నం 2:30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని జేకే కాలనీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం.. మినీ స్టేడియాన్ని, గోవింద్ సెంటర్ లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు తిలక్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరవుతారు. ఇల్లెందు మండలం మేడికుంట వద్ద హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభిస్తారు. సాయంత్రం 6:30 గంటలకు ఫారెస్ట్ గ్రౌండ్ లో నిర్వహించే దసరా ఉత్సవాలకు హాజరవు తారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.





## పూల పండుగకు
# పులకించిన హైదరాబాద్

- అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురం
- 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడపడుచుల ఆటపాటలు
- ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డులో అంగరంగ వైభవంగా వేడుకలు
- గవర్నర్ శివప్రతాప్ శుక్లా, మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు హాజరు
- సినీ తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న సందడి



హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి)

పూలను పూజిస్తూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ సద్దుల బతుకమ్మ వేడుకలు హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు పరిసరాలు రంగురంగుల పూల బతుకమ్మలతో కళకళలాడాయి. ఎటుచూసినా పూల పరిమళాలు.. ఎక్కడ విన్నా బతుకమ్మ పాటలే.. ఆడపడుచుల ఆటపాటలతో నగరం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సంప్రదాయాల పట్ల ఉన్న భక్తిభావానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## నాచారం రహదారికి రూ.44 కోట్లతో మహర్దశ

- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ రఘురాం రెడ్డి.

ఖమ్మం అక్టోబర్ 18( ప్రజా కలం న్యూస్ ) ఏన్కూరు రూ. 44 కోట్లతో నిర్మించే నాచారం రహదారి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అత్యంత క్లిష్టమైన ఆర్థిక శాఖను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్థవంతంగా నిర్వహిస్తూ తెలంగాణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు అందుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో కలెక్టర్ దివాకర.టిఎస్, సిపి సునీల్ దత్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్
కళాశాలలో విషాదం

- బతుకమ్మ వేడుకల్లో కూలిన లైటింగ్ వ్యవస్థ
- 20 మంది విద్యార్థులకు గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం.. మరొకరు కోమాలోకి వెళ్లినట్లు సమాచారం



2లో

# ఆలయాల అభివృద్ధి.. ప్రజా సంక్షేమమే లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా రూ.2,500 కోట్లతో దేవాలయాల అభివృద్ధి
- గోదావరి పరివాహక ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలకు రూ.2,000 కోట్లు
- భద్రాచలం ఆలయానికి రూ.276 కోట్లు.. బాసరకు రూ.354 కోట్లు

ఏన్కూరు--నాచారం రహదారి పనులకు శంకుస్థాపన

ఖమ్మం/ఏన్కూరు, అక్టోబరు 18 (ప్రజాకలం న్యూస్):

ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రాకపోకలకు అనుగుణంగా ఏన్కూరు నుంచి నాచారం వరకు రూ.44 కోట్లతో చేపట్టనున్న బీటీ రహదారి అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయానికి భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారి నిర్మాణంతో భక్తుల రాకపోకలు సులభతరం కావడంతోపాటు హోటళ్లు, వ్యాపారాలు అభివృద్ధి చెంది స్థానికంగా ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

దేవాలయాలకు భారీగా నిధులు

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం దాదాపు రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి నదీ పరివాహక ప్రాంతంలోని భక్తి క్షేత్రాల అభివృద్ధికి రూ.2,000 కోట్లు వెచ్చించనున్నట్లు చెప్పారు. చారిత్రక భద్రాచలం దేవస్థానం సమగ్ర అభివృద్ధికి రూ.276 కోట్లు, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.354 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా రూ.90 వేల కోట్లతో ఆర్‌అండ్‌బీ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రహదారుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలతో అండ

రాష్ట్రంలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా.. కోటి 6 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తున్నామని చెప్పారు.

71 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ 53 లక్షల కుటుంబాలపై కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించామని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే ఆర్టీసీకి రూ.10 వేల కోట్లు చెల్లించిందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయంతో తొలి విడతలో 4.5 లక్షల ఇళ్లను, రెండో విడతతో కలిపి మొత్తం 8 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు.

ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలి

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు తగ్గుతున్నాయని భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జులై వరకు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. నీటి సంరక్షణపై గ్రామీణ ప్రాంతాల్లో కళాబృందాలు, అధికారుల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



నవంబరు 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రతి కుటుంబానికి భరోసా కల్పించేలా ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ప్రజలందరికీ దసరా, నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు మిగిల్చినా ఆర్థిక సర్దుబాట్లు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతుభరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రులు నవంబరు 6లోపు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.

రహదారులతో అభివృద్ధి వేగం

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రాంతీయ అభివృద్ధిలో రహదారుల నిర్మాణం కీలకమన్నారు. రహదారులు మెరుగుపడితే అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. మారుమూల గ్రామాల వరకు అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రహదారి సౌకర్యాలు మెరుగుపడితే పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు నిర్వహణ మరింత సులభతరమవుతాయని అన్నారు.

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఏన్కూరు నుంచి నాచారం మీదుగా అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నాచారం నుంచి జూలూరుపాడు వరకు రహదారిని మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి నిర్మాణంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని దాదాపు పది మండలాలకు అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు.

రూ.3.38 కోట్ల రుణ చెక్కు

కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు రూ.3.38 కోట్ల బ్యాంకు లింకేజీ రుణ చెక్కును ఉప ముఖ్యమంత్రి అందజేశారు. అంతకుముందు అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, టీజీఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌రావు, సీఈ సురేందర్, ఎస్ఈ శ్రీనివాసాచారి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ యుగంధర్‌రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచి అజ్మీరా సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల్లో నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు

ఎమ్మెల్యే అయ్యాక మొట్ట మొదట పని ప్రారంభించింది సిరాల ప్రాజెక్ట్ పునర్ని నిర్మాణం

- గత పదేళ్ల లో అభివృద్ధి జరగక ఇబ్బందులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ ,అక్టోబర్ 18(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): తాను ఎమ్మెల్యే కాగానే మొట్టమొదట పని ప్రారంభించింది, సిరాల ప్రాజెక్టు పునర్నిర్మాణమేఅని,సంవత్సరం లోపు 12 కోట్ల రూపాయలు నిధులతో పరిపూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తున్నామమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.ఆదివారం బైంసా మండలంలోని సిరాల గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో ఐకెపి భవన నిర్మాణాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారీ వర్షాలతో సిరాల ప్రాజెక్టు కట్ట తేగినపుడు తాను రావడం జరిగిందని, ఎమ్మెల్యే కాగానే పనులు పూర్తి చేసిన విషయాన్ని చెప్పారు. గత వది సంవత్సరాల కాలంలో అప్పటి పాలకులు రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ప్రస్తుతం ఇబ్బందులు అవుతున్నాయన్నారు. హమ్ పథకంలో నియోజకవర్గం మొదటి దశలో 230 కిలోమీటర్ల పొడవున రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో పది సంవత్సరాలుగా ఇండ్లు మంజూరు చేయకపోవడంతో ప్రతి గ్రామం నుండి ఇందిరమైన ఇవ్వాలని పెద్ద మొత్తంలో వినతులు వస్తున్నాయని ప్రభుత్వం మొదటి దఫాలో 3500 ఇచ్చి,, రెండవ దశలో 1000 మాత్రమే మంజూరు చేసిందన్నారు. అయినా పేదలకు తన కోటలో ఇండ్లు మంజూరు చేస్తానని చెప్పారు. గ్రామస్తుల కోరిక మేరకు సిరాల ప్రాజెక్ట్ ద్వారా రబీ పంటకు సాగు నీరు అందించే విషయమై అధికారులతో మాట్లాడటం జరుగుతుందన్నారు.రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యా వైద్యం సాగునీరు అందించడమే ధ్యేయంగా నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని, తాను ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినప్పటికీ, అందరికంటే ఎక్కువ నిధులు తెచ్చానన్నారు.కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ తో పాటు, ఎం. పి. వో ప్రదీప్ ఏపీఎం రమేష్ , మార్కెట్ కమిటి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,సర్పంచ్ లు పండిత్ రావ్ పటేల్, సిరం సుమ్మరెడ్డి, సిరం రాజమణి శ్రీనివాస్, మారుతి, సుధాకర్, నాయకులు సదాశివ్, బాలాజీ పటేల్, మోహన్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు





# పూల పండుగకు పులకించిన హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి...

సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చిన మహిళలు.. అందంగా పేర్చిన పూల బతుకమ్మల చుట్టూ చేరి 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ పాటలు పాడారు. కోలాటాలు, సామూహిక నృత్యాలతో సందడి చేశారు. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల సామూహిక నృత్యాలు, జానపద గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుక ప్రాంగణం సందడిగా మారింది. చిన్నారులు, యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత ఉట్టిపడింది.

**ప్రముఖుల సందడి**

సద్దుల బతుకమ్మ వేడుకలకు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రులు డి.అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు పాల్గొని బతుకమ్మ వేడుకలను తిలకించారు. సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కూడా కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ప్రముఖుల రాకతో వేడుకలకు మరింత ప్రత్యేకత చేకూరింది.

బతుకమ్మ పాటలు, పూల బతుకమ్మల సందడి, మహిళల నృత్యాలతో ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు ప్రాంతాలు పండుగ కళను సంతరించుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటేలా సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా ముగిశాయి.

# సంగారెడ్డిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- ఆరు వేదికలపై ఆటపాటలు.. విద్యుద్దీపాలతో కాంతులీనిన కింది బజార్ చెరువు కట్ట
- అలరించిన కళాకారుల ఆటపాటలు, ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన ఫోక్ సింగర్ కనకవ్వ పాటలు
-బతుకమ్మ ఆడి సందడి చేసిన జయా రెడ్డి , నిర్మలా జగ్గారెడ్డి, కుటుంబ సభ్యులు
- ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన ఎనిమిది టన్నుల పూలతో 32 అడుగుల మహా బతుకమ్మ



**సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 18( ప్రజా కలం):**

రంగురంగుల పూల సోయగాలు.. బతుకమ్మ పాటలు.. మహిళల ఆటపాటల కోలాహలం నడుమ సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూలతో పేర్చిన బతుకమ్మలు, సాంస్కృతిక కార్యక్ర మాలు, విద్యుద్దీపాల అలంకరణలతో చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది.

ఎనిమిది టన్నుల పూలతో రూపొందించిన 32 అడుగుల మహా బతుకమ్మ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 16 టన్నుల ఉక్కుతో నిర్మాణాన్ని సిద్ధం చేసి, వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు.

భారీ బతుకమ్మను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు పాటలు పాడు తూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు చెరువు కట్ట పొడవునా ఆరు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. ఆయా వేదికల వద్ద కళాకారుల ఆటపాటలు, జానపద గీతాలు అలరించాయి. ప్రత్యేక ట్రస్ లైటింగ్‌తో వేదికలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. భారీ తెరలు, ఫ్లడ్‌లైట్ టవర్లు, విద్యుద్దీపాల వెలుగులతో చెరువు కట్ట పరిసరాలు కాంతులీనాయి. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని గత వది రోజులుగా వట్టణంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాల అలంకరణలు పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.



సాయంత్రం ఐదు గంటల నుంచే చెరువు కట్ట వద్దకు చేరుకున్న జగ్గారెడ్డి వేడుకల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబురాల్లో పాల్గొని మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. నిర్మల జగ్గారెడ్డి తన కుమార్తె జయారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలకు హాజరయ్యారు. మహిళలతో కలిసి నిర్మల జగ్గారెడ్డి, జయారెడ్డి బతుకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన ఈ వేడుకల్లో పూల బతుకమ్మలు, మహిళల ఆటపాటలు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కూన సంతోష్,కిరణ్‌గౌడ్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ తో పాటు వలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్

# కళాశాలలో విషాదం

- బతుకమ్మ వేడుకల్లో కూలిన లైటింగ్ వ్యవస్థ
- 20 మంది విద్యార్థులకు గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం..

## మరొకరు కోమాలోకి వెళ్లినట్లు సమాచారం

**మహేశ్వరం , అక్టోబర్ 17, (ప్రజా కలం ప్రతినిధి)**

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాల వేళ విషాదకర ఘటన చోటుచేసుకుంది. పండుగ వేడుకల కోసం ఏర్పాటు చేసిన లైటింగ్, సౌండ్ వ్యవస్థ ఒక్కసారిగా కూలిపోవడంతో అక్కడున్న విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు 20 మంది విద్యార్థులు గాయపడినట్లు సమాచారం వేడుకలు జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిని వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరు కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. ఇతర విద్యార్థులకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న కళాశాల యాజమాన్యం, పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.



**భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు**

విద్యార్థుల ఉత్సాహం మధ్య జరగాల్సిన బతుకమ్మ వేడుకలు ప్రమాదంతో విషాదంగా మారడం కలకలం రేపింది. లైటింగ్, సౌండ్ వ్యవస్థ ఏర్పాట్లలో తగిన భద్రతా ప్రమాణాలు పాటించారా? ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమా? అనే అంశాలపై విచారణ జరగాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమివ్వాల్సిన విద్యాసంస్థల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రంగులీనిన రంగలీల మైదానం..

## మహిళల ఆటపాటలతో పండుగ సందడి

-ప్రశాంత వాతావరణానికి పోలీసుల భద్రత..
-విద్యుత్ అంతరాయం లేకుండా సిబ్బంది అప్రమత్తం.
-సంప్రదాయాలకు పెద్దపీట వేసిన మున్సిపాలిటీ..
-స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఏసీపీ అంబటి నర్సయ్య.

**(వరంగల్ / వర్ధన్నపేట) అక్టోబర్ 18, ప్రజాకలం ప్రతినిధి:**

వర్ణవర్ణాల వూలు.. మహిళల కోలాహలం.. బతుకమ్మ పాటలు.. ఆటపాటల నడుమ వర్ధన్నపేట పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం అంబరాన్నంటాయి. పట్టణంలోని రంగలీల మైదానం పూలవనంలా ముస్తాబై వండుగ శోభను సంతరించుకుంది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు, నృత్యాలతో వైదానం మార్మోగింది. పండుగను ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించేందుకు మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టారు.

భద్రతపై ప్రత్యేక దృష్టి..

సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఏసీపీ అంబటి నర్సయ్య స్వయంగా రంగలీల మైదానానికి చేరుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారు స్వేచ్ఛగా బతుకమ్మ ఆడుకునేలా పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళా పోలీసులను అందుబాటులో ఉంచి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కుటుంబాలతో సహా వేడుకలకు వచ్చిన మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొనేలా ప్రశాంత వాతావరణాన్ని కల్పించడంపై అధికారులు దృష్టి సారించారు.

వెలుగుల మధ్య వేడుకలు.. విద్యుత్ శాఖ అప్రమత్తం

పండుగ వేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. విద్యుత్ డీఈ దానయ్య, ఏడీఈ నటరాజ్, ఏఈ తరుణ్, ఎస్ఎల్ఐటీసీ ఎంఎం రాజు తదితర సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాను పర్యవేక్షించారు. మహిళలు బతుకమ్మ ఆటపాటల్లో నిమగ్నమైన సమయంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. పండుగ సజావుగా సాగేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వేడుకలకు అదనపు భరోసానిచ్చింది.


సంప్రదాయాలకు సరికొత్త సోయగం..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, పూల వైవిధ్యానికి అద్దం పడుతుంది. స్థానికంగా లభించే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను కొలవడం ఈ పండుగ ప్రత్యేకత. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో మైదానానికి చేరుకుని బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. చిన్నారులు సైతం పెద్దలతో కలిసి ఆటపాటల్లో పాల్గొని సందడి చేశారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను భావితరాలకు పరిచయం చేసే వేదికగా ఈ వేడుక నిలిచింది.

పాలకవర్గం భాగస్వామ్యం..

మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి వేడుకలకు హాజరైన అతిథులకు స్వాగతం పలికారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు









సైతం బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలతో కలిసి సందడి చేశారు. పట్టణ ప్రజలంతా ఒకచోట చేరి పండుగను జరుపుకోవడంతో రంగలీల మైదానం నందడిగా మారింది. మహిళల ఆటపాటలు, బతుకమ్మ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

పండుగ నిర్వహణలో సమన్వయం

వండుగకు తరలివచ్చిన ప్రజలకు సౌకర్యాలు కల్పించడంతోపాటు భద్రత, విద్యుత్ సరఫరాపై సంబంధిత శాఖలు దృష్టి సారించాయి. మున్సిపల్ యంత్రాంగం, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖల సమన్వయం వేడుకల నిర్వహణలో కీలకంగా నిలిచింది. సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగను ఆస్వాదించేలా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్‌పర్సన్ శిబారాణి, మున్సిపల్ కమిషనర్ కమ్మ కృష్ణ, కౌన్సిలర్లు సిలివేరు కుమారస్వామి, రామాదేవి, దేవేందర్, తిరుపతి సురేష్, తిరుపెల్లి వాణి, విద్యుత్ శాఖ అధికారులు ధనయ్య, నటరాజ్, తరుణ్ తదితరులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంవిఎస్ఆర్ కళాశాలలో దాండియా ఉత్సవాల్లో ప్రమాదంపై న్యాయం చేయాలి

- బాలాపూర్ లో ధర్నాకు సిపిఐ పిలుపు
- సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

బాలాపూర్, అక్టోబర్ 18 (ప్రజా కలం):

బాలాపూర్ మండలం నాదర్గుల్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో దసరా దాండియా ఉత్సవాల సందర్భంగా లైటింగ్ సిస్టమ్ కూలి ఒక విద్యార్థిని మృతి చెంద డంపై న్యాయం చేయాలని బాలాపూర్ మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి డిమాం డ్ చేశారు. "కళాశాల యాజ మాన్యం దాండియా ఉత్సవాల పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసి, పోలీసుల అనుమతి లేకుండా, సరైన భద్రతా ఏర్పాట్లు లేకుండా కార్యక్రమం నిర్వహించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. లైటింగ్ సిస్టమ్ కూలి ఒక విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందగా, మరికొందరు విద్యార్థులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు."బాధిత విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగని పక్షంలో అన్ని ప్రజా సంఘాలతో కలిసి కళాశాల గేటుకు తాళం వేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




# దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

## నాయకన్‌గూడెంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం.



పాలేరు అక్టోబర్ 18 (ప్రజాకలంన్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని ఆదివారం పలు గ్రామాలలో నాయకన్‌గూడెం, రాజుపేట గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రాజుపేట గ్రామంలోని రామాలయం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునరు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాష్టమి సందర్భంగా ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక

## విజయదశమి: ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

నాగర్ కర్నూలు అక్టోబర్ 18 (ప్రజా కలం): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూలు జిల్లా సాయుధ దళం (ఏఆర్) కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఆయుధ పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన ఆయుధాలు, వాహనాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి వండుగను జరుపుకుంటామని తెలిపారు. సమాజంలోని చెడును పారద్రోలి, ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, శాంతియుత వాతావరణం నెలకొనేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూలు డీఎస్పీ శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు జగన్, రాఘవరావు, ఎస్ఐలు, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సుజిత్ రావు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18( ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లాఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో దుర్గ సేవా సమితి మునురుకాపు దుర్గ దేవి కమిటీ ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుసందర్శించారు. ఈ సందర్భంగా మండపంలో కొలువుదీరిన జగన్మాతలను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి,అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు బైండ్ల శ్రీకాంత్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుతుబుద్దిన్ పాషా,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలేటి వినోద్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు కోడిమ్యాల దీపక్ రాజ్,మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గూడసోల్లు ముత్యం రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,తిమ్మాపూర్ మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,కోడిమ్యాల నిఖిల్,పిట్టల వెంకటేష్,కనుక దినేష్, నల్లపోతరాజు శ్రీకాంత్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు అధ్యక్షులు డమాజీ ఎంపిటిసి గూడ రాజిరెడ్డి,ఉపాధ్యక్షులు అలిశెట్టి రాజరెడ్డి,వాల్ గోట్ నరేష్,గూడ రమేష్, నరేందర్,బుక్క ధనంజయ్,తిరుపతి,పటేల్ యూత్ కమిటీ సభ్యులు పడాల రాజేందర్,ఒద్దె ముత్యంరెడ్డి,జంగిలి నరేష్,నవీన్,పోతు మనోహర్,నరేష్ నాయకులు దుర్గా సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక బతుకమ్మ సంబరాలు..

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18( ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని గౌరవించుకునే విధంగా గ్రామ సర్పంచ్ బండి రాజేష్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సామూహిక బతుకమ్మ




సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలందరూ పెద్ద సంఖ్యలో హాజరై, రంగురంగుల బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి రాజేష్ మాట్లాడుతూ.. తెలంగాణఆడబిడ్డలఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి సామూహిక సంబరాలు ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డుసభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు మహిళా సోదరీమనులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్ అభివృద్ధికి నిధులు.. సీసీ రోడ్డు నిర్మాణానికి విజ్ఞప్తి

మల్లాపూర్, అక్టోబర్ 18 (ప్రజా కలం) :

మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్, వాల్గొండ, పాత దాంరాజ్‌పల్లి, కొత్త దాంరాజ్‌పల్లి గ్రామంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం పర్యటించారు. కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరి పుష్కర ఘాట్‌ను పరిశీలించి, అక్కడ నిర్మాణంలో ఉన్న శ్రీచక్ర ఆలయాన్ని సందర్శించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్ వద్ద మౌలిక వసతుల కల్పన కోసం రూ. 22 లక్షల నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన జువ్వాడి నర్సింగరావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామం నుంచి గోదావరి పుష్కర ఘాట్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని, ఘాట్ వద్ద భక్తులకు అవసరమైన మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అదనపు నిధులు మంజూరు చేయించాలని సర్పంచ్ ఏగ్యారపు లింబాద్రి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, కొత్త దాంరాజ్ పల్లి సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి, వెంకటరావుపేట్ సర్పంచ్ కనుముల వెంకటేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు సురకంటి సంతోష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుపట్ల నవీన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మామిడి రాజశేఖర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, బద్దం శంకర్ రెడ్డి, లోక ప్రతాప్, నిగ రవి మరియు ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

### విజేతలకు బహుమతులు అందజేసిన నాతరి స్వామి

### క్రీడాకారులను ప్రోత్సహించిన బండి లక్ష్మణ్



బెల్లంపల్లి, అక్టోబరు 18 (ప్రజాకలం ప్రతినిధి): బెల్లంపల్లి మండలం భూదాఖుర్దు గ్రామపంచాయతీ పరిధిలోని కాశిరెడ్డిపల్లి క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మూడో సీజన్ ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచి ఎంబడి రాణి--సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన ఎలైట్ 11 జట్టుకు నాతరి స్వామి రూ.15 వేల నగదు బహుమతిని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన భూదాఖుర్ద్ క్రికెట్ ఫ్రెండ్స్ యూత్--ఎస్ఆర్ఆర్ డెయిరీ ఫామ్ జట్టుకు రూ.10 వేల నగదు బహుమతి అందించారు. విజేత, రన్నరప్ జట్లకు జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున ప్రొప్రైటర్ బండి లక్ష్మణ్ బ్యూటీ కిట్లు అందజేసి క్రీడాకారులను ప్రోత్సహించారు.

క్రీడలతో ఆరోగ్యం.. ఉల్లాసం

ఈ సందర్భంగా నాతరి స్వామి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యువత మానసిక ఒత్తిడికి లోనుకాకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి చదువుతో పాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి, సీనియర్ నాయకులు ఎంబడి సురేష్, పురంశెట్టి రాజేశం, డోల్కాషీ సత్తయ్య, మరపక వంశీ తదితర నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా మన జిల్లా - మన రామగిరి

### -17 కిలోమీటర్ల మేర సాగిన వాకింగ్.. ట్రెక్కింగ్

### - జెండా ఊపి ప్రారంభించిన ఏసీపీ మడత రమేష్



పెద్దపల్లి,అక్టోబర్ 18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రామగిరి ఖిల్లా చారిత్రక ప్రాధాన్యాన్ని చాటిచెప్పడంతో పాటు ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు చేపట్టిన మన జిల్లా –మన రామగిరి వాకింగ్,ట్రెక్కింగ్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగిందని ఏసీపీ మడత రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఏసీపీ మడత రమేష్ ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సహజసిద్ధమైన ప్రకృతి అందాలు,చారిత్రక కట్టడాలతో అలరారుతున్న రామగిరి ఖిల్లా పర్యాటకులను ఆకర్షించేం దుకు ఎంతో అనువైన ప్రదేశమని పేర్కొన్నారు.

ఇలాంటి కార్యక్రమాలు యువతలో శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా,చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు.పర్యాటక అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని,విస్తృత ప్రచారంతో ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సుమారు 100 నుంచి 150 మంది వాకర్స్, ట్రెక్కర్స్ ఉత్సాహంగా పాల్గొని దాదాపు 17 కిలోమీటర్ల మేర ట్రెక్కింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ట్రెక్కింగ్ పూర్తి చేసుకున్న వారికి నిర్వాహకులు మహిపాల్ రెడ్డి మెడల్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,నిర్వాహకులు మైపాల్ రెడ్డి,సెక్షన్ పర్యవేక్షకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా కల్పించడమే ధ్యేయం

### -హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ

### -కరువు పరిస్థితుల అధ్యయనానికి రాష్ట్రవ్యాప్త ప్రజాయాత్ర

### -పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన



పెద్దపల్లి,అక్టోబర్ 18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు భరోసా కల్పించి, క్షేత్రస్థాయి సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించడమే ప్రజాయాత్ర ముఖ్య ఉద్దేశమని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ స్పష్టం చేశారు. పెద్దపల్లి కమాన్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ వరకు రాష్ట్రవ్యాప్తంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఎల్‌నినో ప్రభావం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని,రానున్న రోజుల్లో కరువు ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నీటి లభ్యత తక్కువగా ఉన్నందున కేవలం వరిపైనే ఆధారపడకుండా కంది,మొక్కజొన్న,వేరుశనగ నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా గ్రామాల్లో కళాకారుల బృందాల ఆటపాటల ద్వారా రైతుల్లో చైతన్యం తెస్తున్నామని చెప్పారు.అసైన్డ్ భూములపై పేదలకు పూర్తి హక్కులు కల్పిస్తామని ఇచ్చిన హామీపై ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని,కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో ఈ సమస్య ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.సుద్దాల గ్రామంలో కరెంట్ సరఫరా లేక రైతులు డీజిల్ ఇంజిన్లపై ఆధారపడి సాగు చేయాల్సి వస్తోందని,ఎదులాపురంలో నీరందక వరి పంటలు ఎండిపోతున్న దుస్థితి నెలకొందని తెలిపారు.వీటితో పాటు ఓటు హక్కు పరిరక్షణ,కులగణనలో బీసీ కేటగిరీ గుర్తింపు,రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధుల కేటాయింపు వంటి ప్రజా సమస్యలపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.రైతాంగ సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు,కళాకారులు గుగ్గిళ్ల ఎల్లన్న,కడారి శ్రీనివాస్,మేడ స్వామి,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న డాక్టర్ రఘు



మెట్‌పల్లి:( కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా కలం) చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు మోత్కూరి శివగౌడ్, చిల్లివేరి నితిన్, కైతి శ్యామ్ ఆహ్వానం మేరకు కోరుట్ల నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ రఘు జై భవానీ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ విజేత జట్టుకి బహుమతి అందజేసిన ఎస్సై జి నవీన్ కుమార్...



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18( ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు జరిగినది విజేత జట్టుగా తిమ్మాపూర్. రన్నర్పుగా వర్ష కొండ జట్టు గెలవగా విజేత జట్టుకి నగదు బహుమతి 10,000/-, మరియు రన్నరపుగా గెలిచిన జట్టుకి 5000/- రూపాయలు బహుమతిగా ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్.చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

## దుర్గాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్

ఎండపల్లి, అక్టోబర్ 18 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని కొండాపూర్ గ్రామం లో ఆదివారం రోజున దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇండియన్



మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ డి. గురువారెడ్డి పాల్గొని దుర్గ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కొండాపూర్ గ్రామం లో దుర్గాదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ డి గురువారెడ్డి వెంట వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ విజయ్, మన్నె జితేందర్, లెజెండ్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు

### 9 మందికి శస్త్రచికిత్సలు..

### ఉచితంగా కంటి అద్దాలు, మందుల పంపిణీ

జగిత్యాల: ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా కలం)

నిరుపేదలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో




జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆపి, రోటరీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన తొమ్మిది మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైన మందులను అందజేశారు. నిరుపేదలకు కంటి వైద్య సేవలు అందించడంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు టీవీ సూర్యం, డాక్టర్ విజయ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బండ పర్వతాలు కుమారుడికి ఎమ్మెల్యే పరామర్శ

### ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ అక్టోబర్ 18 ప్రజా కలం):

నాగర్కర్నూల్ జిల్లా తెల్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండ పర్వతాలు గారి కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆదివారం గాయత్రి ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో గాయపడిన బండ పర్వతాలు కుమారుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడం పట్ల బాధిత కుటుంబానికి భరోసా లభించింది.ఈ సందర్భంగా బాధితుడు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ప్రజాప్రతినిధులు ఆపద సమయంలో బాధితులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడం ఎంతో ప్రాధాన్యమైన విషయమని పలువురు పేర్కొన్నారు.



# అరుణాచలంలో బెల్లంపల్లి బతుకమ్మ సంబరాలు!

**-అరుణాచలేశ్వరుని సన్నిధిలో తెలంగాణ సంస్కృతి వైభవం**

**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన మహిళల సంప్రదాయ వేడుకలు**

బెల్లంపల్లి, అక్టోబర్18, (ప్రజాకలం) ప్రతినిధి

అరుణాచలం: తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన మహిళలు అరుణాచలం పుణ్యక్షేత్రంలో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచలేశ్వరుని దర్శించుకున్న అనంతరం, రాజగోపురం ముందు మహిళలందరూ ఒక్కచోట చేరి తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణలో ఎంతో వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగను ఈసారి స్వరాష్ట్రంలో జరుపుకోలేకపోయినా, బెల్లంపల్లికి చెందిన మహిళలు అరుణాచలం పుణ్యభూమిలోనే బతుకమ్మను ఆడుతూ తమ సంప్రదాయాలపై ఉన్న మమకారాన్ని చాటిచెప్పారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.తెలంగాణకు దూరంగా ఉన్నా.. తెలంగాణ సంస్కృతికి దూరం కాలేదు! అన్నట్లుగా బెల్లంపల్లి మహిళలు నిర్వహించిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది. బతుకమ్మ అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, అది తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిని ఆరాధించే మన సంప్రదాయానికి ప్రతీక అని ఈ సందర్భంగా చాటిచెప్పారు.అరుణాచలేశ్వరుని దర్శనం, గిరి ప్రదక్షిణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు తమ ప్రాంతీయ సంస్కృతిని కూడా గౌరవిస్తూ పండుగ జరుపుకోవడం విశేషం. పుట్టిన ఊరికి, సొంత ప్రాంతానికి దూరంగా ఉన్నప్పటికీ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను మరిచిపోకుండా ఆచరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**పూల పండుగతో తెలంగాణలో పండుగ శోభ**

**ప్రకృతి పూలకు పూజలు.. ఆడపడుచుల ఆటపాటలతో పల్లెల్లో సందడి**

గొల్లపల్లి అక్టోబర్ 20 ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా



జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా అలంకరించి, గౌరీదేవిని పెట్టి పసుపు కుంకుమతో అలంకరించి అందరూ ఒకచోట చేరి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడారు.అనంతరం సద్దుల బతుకమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి,నైవేద్యాలు ఒకరికొకరు పంచుకొని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ పల్లెల్లో పండుగ వాతావరణాన్ని నింపింది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం.. పూల పరిమళంతో మన సంప్రదాయాలకు మరింత వన్నెతెచ్చింది.



# కాపర్ డ్యాంల నిర్మాణంతో సాగునీరు అందించాలి

**- రూ.200--300 కోట్లు ఖర్చు చేస్తే 100 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధ్యం**

**- రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి - మాజీ మంత్రి జీవన్‌రెడ్డి**

జగిత్యాల ప్రతినిధి
అక్టోబర్ 18 (ప్రజా కలం)

రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ఆలోచించి, రైతులకు సాగునీరు అందించేలా నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి కోరారు. కాపర్ డ్యాంల నిర్మాణం చేపట్టి, ప్రాణహిత నదిలో వృథాగా పోతున్న నీటిని ఎత్తిపోస్తే సాగునీటి సమస్యను కొంతమేర అధిగమించవచ్చని సూచించారు. సుమారు రూ.200 నుంచి రూ.300 కోట్లు ఖర్చు చేస్తే 100 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించి, దాదాపు రూ.30 వేల కోట్ల విలువైన ఆర్థిక ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఎంపీ సంతోష్‌కుమార్ చేపట్టిన 'ఊరూరా జమ్మిచెట్టు.. గుడిగుడికో జమ్మిచెట్టు' కార్యక్రమంలో భాగంగా జమ్మి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి రాంచంద్రారెడ్డి, తాటిపర్తి సీకే రెడ్డి, ఆరావ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పోనిశెట్టి మహేశ్, ఉపసర్పంచ్ లక్ష్మణ్‌తో పాటు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజల సుభిక్షం కోసం చేపట్టిన హరితహారం స్ఫూర్తితో ఎంపీ సంతోష్‌కుమార్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం అభినందనీయమన్నారు. జమ్మి చెట్టు విజయానికి చిహ్నమని, బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఊరూరా, గుడిగుడికీ జమ్మి మొక్కలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఎంపీ సంతోష్‌కుమార్‌ను అభినందించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలతో పాటు మొక్కలను పంపిణీ చేయడం కూడా వర్యావరణ హితవైన కార్యక్రమమని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, దిగువ ప్రాంతాల నుంచి ఎగువ ప్రాంతాలకు నీటిని తరలించే లక్ష్యంతో గతంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ నుంచి అన్నారం, అక్కడి నుంచి సుందిళ్ల, ఎల్లంపల్లి మీదుగా ఎల్ఎండీకి నీటిని తరలించడంతో పాటు, రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీకి నీటిని అందించే ప్రణాళికలు ఉన్నాయని వివరించారు..ప్రస్తుతం ప్రాణహిత నదిలో సుమారు 20 వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోందని, మేడిగడ్డపై ఆధారపడకుండా కన్నెపల్లి వద్ద 93.5 మీటర్ల స్థాయి నుంచి నీటిని ఎత్తిపోసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సుమారు రూ.100 కోట్లతో నెల రోజుల్లో కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టవచ్చని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను వినియోగించుకునే అవకాశాలపైనా దృష్టి సారించాలని కోరారు. అవసరమైతే ఆ బ్యారేజీల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు అండగా నిలవాలని



జీవన్‌రెడ్డి అన్నారు. రెండో పంట సాగు చేయవద్దని సూచించడం కంటే, సాగునీరు, విద్యుత్ సరఫరా అందించి ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవకాశం కల్పించాలని కోరారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో ఏడాది పాటు ప్రయత్నాలు చేసిన అనంతరం, పరిస్థితుల నేపథ్యంలో దిగువ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాల్సి వచ్చిందని వివరించారు. రైతులు, రైతు కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను పెంచడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మక నిర్ణయాలు తీసుకోవాలని జీవన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కమిటీ సభ్యులు దుర్గయ్య, హన్మంతరావు, రాజిరెడ్డి, విజయ్, రవీందర్, సతీష్, నర్సయ్య, జలందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ఆడబిడ్డలకు, ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి వీల్‌చైర్ల విరాళం

**వృద్ధులు, దివ్యాంగ భక్తుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ సేవా కార్యక్రమం**

ప్రజాకలం ప్రతినిధి, భద్రాచలం, అక్టోబర్ 18

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి భద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఐదు వీల్‌చైర్లను విరాళంగా అందజేశారు. సుమారు రూ.25 వేల విలువైన వీల్‌చైర్లను శనివారం ఆలయ అధికారులకు అందించారు. ఆలయానికి విచ్చేసే వృద్ధులు, దివ్యాంగ భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్వామివారిని దర్శించుకునేందుకు వీలుగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) దామోదర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ ముందుకు వచ్చి వీల్‌చైర్లను విరాళంగా అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు షేక్ అజీమ్, కార్యదర్శి పాపినేని శ్రీనాథ్ రాజేష్, రోటరీ క్లబ్ ప్రతినిధులు యశోద రాంబాబు, అజయ్ కుమార్, ప్రభాకర్ గుప్తా, దారా బాలాజీ, రాజారెడ్డి, వాసిరెడ్డి సాంబశివరావు, శ్రీనివాస్ రెడ్డి, చలపతి, శంకర్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు. అలాగే ఆలయ సిబ్బంది శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రామారావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పూల కోసం వెళ్లి కానరాని లోకాలకు

**-కళ్లెదుటే తండ్రి జలసమాధి**

పెద్దపల్లి,అక్టోబర్ 18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పండుగ పూట ఆ ఇంట్లో నవ్వులు విరియాల్సిన వేళ.. తీరని విషాదం అలుముకుంది.దసరా సంబురాల కోసం పూలు కోసేందుకు వెళ్లిన ఓ తండ్రిని చెరువు రూపంలో మృత్యువు కబళించింది. కళ్లెదుటే నాన్న ప్రాణాలు గాల్లో



కలిసిపోతుంటే,ఏమీ చేయలేక ఆ కుమారుడు గుండెలవిసేలా రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి గ్రామానికి చెందిన జాడి సాంబయ్య (40) ఆదివారం ఉదయం దసరా పూజ కోసం పూలు తెచ్చేందుకు తన కుమారుడు చరణ్‌తో కలిసి పొరుగునే ఉన్న కొత్తపల్లి చెరువు వద్దకు వెళ్లాడు.చెరువు గట్టున పూలు కోసే క్రమంలో సాంబయ్య ప్రమాదవశాత్తు లోతైన నీటిలోకి జారిపడ్డాడు.ఈత రాకపోవడంతో నీట మునుగుతూ కాపాడాలంటూ కేకలు వేశాడు.తీరంలో ఉన్న కుమారుడు చరణ్.. తండ్రి మునిగిపోతుండడం చూసి భయంతో కేకలు వేస్తూ పరుగున వెళ్లి గ్రామస్థులకు సమాచారం అందించాడు.స్థానికులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని నీటిలో గాలించి బయటకు తీసేలోపే సాంబయ్య ప్రాణాలు విడిచాడు.పండుగ వేళ ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. మృతుడి భార్య స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసంత్‌నగర్ ఎస్సై శ్రీధర్ కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ విషాద ఘటనతో పాలకుర్తి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# పూల జాతరతో పులకించిన పెద్దపల్లి

**-మినీ ట్యాంక్ బండ్ వద్ద కనులపండువగా సద్దుల బతుకమ్మ సంబరాలు**

పెద్దపల్లి,అక్టోబర్ 18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే తీరొక్క పూల పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత వైభవోపేతంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగాయి. తొమ్మిది రోజుల పాటు సాగిన పూల జాతర ముగింపు దశకు చేరుకోవడంతో పట్టణమంతా పండుగ శోభతో మురిసిపోయింది.ముఖ్యంగా స్థానిక ఎల్లమ్మ గుండమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్ పరిసరాలు భక్తజన సంద్రంగా మారి,రంగురంగుల పూల వనమై వెలిగిపోయాయి.

పల్లె సంస్కృతిని తలపించిన ఏర్పాట్లు

ఆదివారం సాయంత్రం నుంచే పట్టణంలోని వివిధ కాలనీల నుంచి మహిళలు, యువతులు, చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణతో అలంకరించుకుని పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.గునుగు,తంగేడు, బంతి,చామంతి,గులాబీ,రుద్రాక్ష వంటి సహజసిద్ధమైన అడవి పూలతో గోపురాల్లా పేర్చిన బతుకమ్మలను తలపై ఎత్తుకుని మినీ ట్యాంక్ బండ్‌కు చేరుకున్నారు. మార్గమధ్యంలో డప్పు చప్పుళ్లు,ఆటపాటలతో వీధులన్నీ సందడిగా మారాయి.మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.చెరువు కట్టపై బతుకమ్మలను మధ్యలో ఉంచి,వాటి చుట్టూ మహిళలు వలయాలుగా చేరి చప్పట్లు కొడుతూ లయబద్ధంగా అడుగులు వేశారు.

ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక బతుకమ్మ

–ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

ప్రకృతిని పూజిస్తూ,ఆడబిడ్డలను గౌరవించే అపురూపమైన సంస్కృతి ఒక్క తెలంగాణ లోనే ఉందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు కొనియాడారు. తెలంగాణ అస్థిత్వానికి,సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువుటద్దమని, కులమతాలకతీతంగా ఊరంతా ఒక్కటై ఆడుకునే ఈ వేడుక సమాజంలో ఐక్యతను,ప్రేమానురాగాలను పెంపొందిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,పెద్దపల్లి నియోజకవర్గ ఆడబిడ్డలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నిండాలని,పెద్దపల్లి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని గౌరమ్మను ప్రార్థించారు.నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.?పండుగ సందర్భంగా ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు,మున్సిపల్,పోలీస్ యంత్రాంగం,సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ప్రతిధ్వనించిన జానపద పాటలు

శ్రీలక్ష్మి నీ మహిమలు గౌరమ్మ..చిత్రమై తోచునమ్మా, ఒక్కేసి పువ్వేసి సంధమామ.. ఒక్క జాములాయె సంధమామ, కలవారి కోడలా ఉయ్యాలో.. కనకమాలక్ష్మి ఉయ్యాలో అంటూ మహిళలు



ఆలపించిన సంప్రదాయ జానపద పాటలు మినీ ట్యాంక్ బండ్ ప్రాంతమంతా మార్మోగాయి. వయసుతో నిమిత్తం లేకుండా నవతరం యువతులు సైతం పెద్దలతో కలిసి ఉత్సాహంగా అడుగులు కలుపుతూ తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పారు. పట్టణ ప్రజలు,కుటుంబ సమేతంగా వచ్చిన వీక్షకులు ఈ దృశ్యాలను తిలకించి పరవశించిపోయారు.

భక్తిశ్రద్ధలతో నిమజ్జనం – సద్దుల పంపిణీ

చీకటి పడే వేళ గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి,మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చుపుచ్చుకున్నారు. పోయిరా గౌరమ్మ..మళ్లీ ఏటికి రారమ్మ అంటూ సాగనంపుతూ బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ గుండమ్మ చెరువు నీటిలో నిమజ్జనం చేశారు.అనంతరం ఇళ్ల వద్ద నుంచి సిద్ధం చేసుకుని తెచ్చిన పెరుగన్నం,పులిహోర,నువ్వుల సద్ది,కొబ్బరి సద్ది,పల్లీల సద్ది వంటి ఐదు రకాల సద్దులను మహిళలు ఒకరికొకరు పంచుకుని ఆప్యాయతను చాటుకున్నారు.

పటిష్టమైన భద్రత,మున్సిపల్ సేవలు

వేడుకలు ఎలాంటి ఆటంకం లేకుండా సాగేందుకు మున్సిపల్ యంత్రాంగం,పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టాయి.మినీ ట్యాంక్ బండ్ వద్ద బారికేడ్లు,పారిశుద్ధ్య పనులు,తాగునీటి సౌకర్యాలు కల్పించారు.చెరువు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను,ప్రత్యేక లైటింగ్ వ్యవస్థను అందుబాటులో ఉంచారు.పోలీసులు ట్రాఫిక్ నియంత్రణతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించడంతో ఉత్సవాలు ప్రశాంతంగా,విజయవంతంగా ముగిశాయి.

## ముంబైలో ఘనంగా పద్మశాలిచే బతుకమ్మ సంబురాలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబరు 18:

శ్రీ మార్కండేయ పద్మశాలి యువక సంఘం (రిజి) ప్రభాదేవి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముంబై ప్రభాదేవిలోని డాక్టర్ అంబేద్కర్ నగర్ లో బతుకమ్మ



సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చారు. వాటి చుట్టూ తిరుగుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయ ఆట పాటలతో సందడి చేశారు. నూతన సంప్రదాయ డ్రెస్సులు ధరించి తమ ప్రత్యేకతను చాటారు. ఇందులో మహిళా శాఖకు చెందిన శారద ఎక్కల్దేవి, మేఘమాల వంగరి, శారద యెలిగేటి, అశ్విని కటకం, కవిత వల్లకాటి, జ్యోతి కన్నా, సంగీత గుండు, వందన చిలివేరి, శోభా రాపోలు తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఆట మధ్యలో ఆపి స్థానిక బహుజన నాయకులైన బిఎస్పీ మహారాష్ట్ర కార్యదర్శి నాగసేన్ మాలజీ, జంగం లింగోజి, టీచర్ ఉల్లెంగల కృష్ణ, జర్నలిస్ట్ మూలనివాసి మాలజీ లను పుష్ప గుచ్ఛం ఇచ్చి శాల్వ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు సంకు అశోక్, ప్రధాన కార్యదర్శి రవ్వ శ్రీహరి, దోర్నాల రవీంధర్, చిలక గంగాధర్, పిట్ల నారాయణ, గనపురం రవీంద్ర, సీత గణేష్ పద్మశాలి తదితరులు క్రియాశీల పాత్ర పోషించారు.



## బాచుపల్లిలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఆటపాటలతో హోరెత్తిన పోచమ్మ ఆలయ ప్రాంగణం ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు బాచుపల్లిలో వైభవంగా జరిగాయి. బాచుపల్లిలోని పోచమ్మ ఆలయం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని పూల బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలు, ఆటపాటలతో సందడి చేశారు. మహిళల కోలాహలం, బతుకమ్మ పాటలతో ఆలయ పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. బాచుపల్లి మాజీ సర్పంచ్, ఎన్ఎంసీ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ నిర్వహించిన ఈ వేడుకలు స్థానికంగా పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల సందడి ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో బాచుపల్లిలో పండుగ కళ ఉట్టిపడింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు భవిష్యత్ తరాలకు తెలపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కులమతాలకు అతీతంగా వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.




## ఎండమూరి కాలనీలో రూ.60 లక్షల సిఎంసి నిధులతో మంజూరైన సీసీ రోడ్లను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం-- మహాదేవపురం డివిజన్ 277 ఎండమూరి కాలనీలో సిఎంసి (జవీజ)నిధుల ద్వారా రూ.60 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, కాలనీల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ సుమన్, భీమ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అంజిరెడ్డి, చంద్రశేఖర్, రమేష్ రెడ్డి, మైనారిటీ నాయకులు షఫీ, ఫరీనాఖాన్, గఫర్ రహీమ్, ఖలీమ్, శ్రీలత తదితర కాలనీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

### పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

మేడిపల్లి అక్టోబర్ 18(ప్రజాకలం న్యూస్)

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని, ఎంఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, చెంగిచర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ యాకూబ్ ఆధ్వర్యంలో తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ చేతుల మీదుగా పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూనా జన్మదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి,సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి పేద కుటుంబాలకు అండగా నిలిచిన మొహమ్మద్ యాకూబ్, పాల్గొన్న నాయకులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, పేదలకు సహాయం చేయడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయం. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకోవాలని భవిష్యత్తులోనూ ప్రజాసేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

ఈ సందర్భంగా మొహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ, తోటకూర వజ్రేష్ యాదవ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి, చెంగిచర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్,చెంగిచర్ల డివిజన్ ప్రధాన కార్యదర్శులు కుర్రి మహేష్,ఆసర్ల బీరప్ప,మేకల శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి రాజురెడ్డి, కార్యదర్శి గడ్డం యాదగిరి,మేడ్చల్ నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ముస్తాక్, చెంగిచర్ల డివిజన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జనానికి నీటి కొరత,

### వెంటనే స్పందించిన మల్యాల సర్పంచ్ దొమ్మాట రమాదేవి శంకర్

### ఎండిన చెరువు.. 'శవణ్ కుంట'లో ట్యాంకర్లతో నీటి ఏర్పాటు

### మల్యాల పంచాయతీ పరిధిలో ఆడపడుచుల బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు, హర్షం వ్యక్తం చేసిన గ్రామ ఆడపడుచులు




బొమ్మలరామారం,అక్టోబర్ 18(ప్రజా కలం)

తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మల్యాల గ్రామంలోని ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత వైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో మల్యాల గ్రామ పంచాయతీ సర్పంచ్ దొమ్మాట రమాదేవి శంకర్ ప్రత్యేక ఏర్పాట్లు చేవట్టారు ఎల్ నీనో ప్రభావంతోఎండల తీవ్రత మరియు వర్షభావం తగ్గిపోవడంతో మల్యాల గ్రామంలోని ప్రధాన చెరువు పూర్తిగా ఎండిపోవడంతో బతుకమ్మ నిమజ్జనానికి నీటి సమస్య ఏర్పడింది. ఆడపడుచుల కష్టాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ దొమ్మాట రమాదేవి శంకర్ తక్షణమే స్పందించి బతుకమ్మ వేడుకలకు నీటి కొరత లేకుండా చూసేందుకు ప్రత్యేక చొరవ చూపారు.

గ్రామంలోని 'శవణ్ కుంట'ను శ్రమదానంతో శుభ్రం చేయించి,వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సమృద్ధిగా నింపారు బతుకమ్మ నిమజ్జనం ప్రశాంతంగా సంప్రదాయబద్ధంగా జరిగేలా కుంట వద్ద లైటింగ్,విద్యుత్ సౌకర్యం,ఘాట్ వద్ద రక్షణ చర్యలు పూర్తి చేశారు.చెరువు ఎండిపోయినా సర్పంచ్ తీసుకున్న ఈ ముందస్తు చర్యలతో గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు మార్గం సుగమమైంది.సర్పంచ్ చూపిన సమయస్ఫూర్తికి, ప్రజా సంక్షేమ పట్ల వారికున్న శ్రద్ధకు గ్రామ ప్రజలు, ఆడపడుచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు నక్షత్ర హారతి అందజేత!

### -అమ్మవారి సేవలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది.

### -బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు.

(వరంగల్/వర్దన్నపేట) అక్టోబర్ 18 ప్రజాకలం ప్రతినిధి:

శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి పూజా కార్యక్రమాలకు బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు, కమలాకర్ సోదరులు నక్షత్ర హారతిని అందజేశారు. నవరాత్రి ఉత్సవ కమిటీకి హారతిని సమర్పించి అమ్మవారి సేవలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా అడుప రాజు, కమలాకర్ సోదరులు మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అమ్మవారి సేవలో భాగస్వామ్యం కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడంతోపాటు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.



గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. దుర్గామాత కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

## శబరి సన్నిధికి పాదయాత్ర

నందిగామ అక్టోబర్ 18 ప్రజా కలం ): ప్రతినిధి

నందిగామ మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప భక్తుడు ఎంబడి అంజి యాదవ్ గురు స్వామి 18 వ పడి శబరిమలైకి చేపట్టిన 7వ మహా పాదయాత్రను ఆదివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్ మరియు నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై పాదయాత్రను ప్రారంభించారు అంజి యాదవ్ ఆధ్వర్యంలో మొత్తం 21 మంది అయ్యప్ప స్వామి భక్తులు శబరిమల క్షేత్ర దర్శనానికై పాదయాత్రగా బయలుదేరారు సత్యన్మయ్య నిరంతరనిష్ట భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధరించి కఠిన నియమ నిష్టలను పాటిస్తూ పూజలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు పాదయాత్ర ద్వారా శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు బయలుదేరిన భక్తుల సంకల్పం గొప్పదని ఈ యాత్ర దిగ్విజయంగా సాగి నియోజకవర్గ ప్రజలకు అయ్యప్ప స్వామి చల్లని చూపులు లభించాలని శుభాకాంక్షలు తెలిపారు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కోఆర్డినేటర్ పి. రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, ఫరూక్‌నగర్ మండల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, చైర్మన్ అంబటి ప్రభాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు యాదవ్, లక్ష్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ తాలూకా చైర్మన్ జాంగారి రవి,కేకే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల బీమాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి

### రూ.88 ప్రీమియంలో సర్కారు వాటా రూ.75..

### పెంపకందారుడిపై రూ.13 భారం

బీబీనగర్, అక్టోబర్ 18 (ప్రజాకలం): గొర్రెలు, మేకల పెంపకందారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ప్రారంభించిన ఈ పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు అన్ని జిల్లాలకు విస్తరించాలని డిమాండ్ చేశారు. ఈ పథకం కింద ఒక్కో గొర్రె లేదా మేకకు ఏడాదికి రూ.88 ప్రీమియం చెల్లించాల్సి ఉండగా, అందులో ప్రభుత్వం రూ.75 భరిస్తుందని, పెంపకందారుడు కేవలం రూ.13 చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. ప్రభుత్వం సుమారు 85 శాతం ప్రీమియం భరించడం వల్ల పెంపకందారులకు ఆర్థికంగా ఊరట లభిస్తుందన్నారు.వ్యాధులు, ప్రమాదాలు, ఇతర కారణాలతో గొర్రెలు, మేకలు మృత్యువాత పడితే వాటిపై ఆధారపడి జీవించే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. బీమా సౌకర్యం అందుబాటులో ఉంటే ఇలాంటి నష్టాల సమయంలో వారికి ఆర్థిక రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన పెంపకందారులందరికీ బీమా వర్తింపజేయాలని, గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సోము రమేష్ కురుమ విజ్ఞప్తి చేశారు.





## దుర్గామాత పూజా, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, డిసిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రెటరీ మొహమ్మద్ జకీర్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284 డివిజన్ గణేష్ నగర్ లో ఆదివారం నిర్వహించిన దుర్గామాత పూజా, అన్నదాన కార్యక్రమాల్లో టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రెటరీ మొహమ్మద్ జకీర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యువత భక్తితో పాటు అభివృద్ధి వైపు ఆలోచన చేయాలని సూచించారు. వివిధ కాలనీ అధ్యక్షులు, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పర్వతగిరి నూతన ఎస్సై రాజ్‌కుమార్‌కు ప్రెస్ క్లబ్ అభినందనలు.

### -- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు.

(వరంగల్/పర్వతగిరి) అక్టోబర్ 18, ప్రజాకలం ప్రతినిధి:

వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పెగడ రాజ్‌కుమార్‌ను పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రాజ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పర్వతగిరి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ఆయన చేపట్టే చర్యలకు సహకరిస్తామని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు. పోలీసు శాఖకు, జర్నలిస్టులకు మధ్య సమన్వయం కొనసాగిస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు.

## నిజాలు ప్రజల ముందుకు రావాలి తెలంగాణ రైతుల ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

### బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు ఎండీ గఫూర్

నాగర్‌కర్నూల్ అక్టోబర్ 18 (ప్రజా కలం): తెలంగాణ ఆత్మగౌరవం కోసం, ప్రజల ఆశలు, ఆకాంక్షల సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విశేషంగా కృషి చేశారని బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు ఎండీ గఫూర్ పేర్కొన్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, ముఖ్యంగా కొండపోచమ్మ సాగర్‌కు సంబంధించి ప్రజల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఏ వార్తనైనా ప్రజలు వాస్తవాలు, ఆధారాల ఆధారంగా పరిశీలించాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా నిజాలు ప్రజల ముందుకు రావడమే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలు, సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తు, ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలని, ఏ సంస్థపైనైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో ప్రశ్నించాలని, అవసరమైతే చట్టబద్ధమైన మార్గాల్లో న్యాయం కోరాలని సూచించారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తీసుకునే చట్టపరమైన చర్యలకు తాము మద్దతుగా నిలుస్తామని గఫూర్ తెలిపారు. సంబంధిత వార్తలో తప్పులు ఉన్నట్లు నిరూపితమైతే వాటిని సరిదిద్ది, తగిన వివరణ ఇవ్వాలని కోరారు.వ్యక్తులపై ద్వేషం తమ లక్ష్యం కాదని, నిజాల కోసం, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## చిట్కుల్‌లో బతుకమ్మ కళకళ..

### భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పూజల్లో పాల్గొన్న నీలం మధు

పటాన్‌చేరు, అక్టోబర్ 18 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ప్రకృతిని,పూలను ఆరాధించే అపురూపమైన పండుగ బతుకమ్మ నిలుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఆటపాటలతో, పూలతో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. చిట్కుల్‌లోని తన నివాసంలో సతీమణి నీలం కవిత సద్దుల బతుకమ్మ సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మకు నీలం మధు ముదిరాజ్ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామగ్రామాన అక్కాచెల్లెళ్లు ఒక్కచోట చేరి బతుకమ్మ పాటలు,ఆటలతో ఆనందాన్ని పంచుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. పూలనే దేవతగా కొలిచే గొప్ప సంస్కృతి తెలంగాణకు సొంతమని తెలిపారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. గౌరీమాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు..



## కొల్చారం మండలంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### పూల బతుకమ్మలతో మహిళల సందడి ఆటపాటలతో మారుమోగిన గ్రామాలు

మెదక్ అక్టోబర్ 18(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లా కొల్చారం మండలంలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా మహిళలు తమ ఇళ్లలో వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్చారం మండలంలోని కొల్చారం, రంగంపేట, వరిగుంతం, చిన్న ఘనపూర్, ఎనగండ్ల, పైతర తదితర గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. ఆయా గ్రామాల్లోని ప్రధాన దేవాలయాల వద్ద మహిళలు బతుకమ్మలను ఉంచి సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. పండుగలో భాగంగా మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రధాన చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల సర్పంచులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. దీంతో మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

## మహిళల భద్రతే ధ్యేయం.. బతుకమ్మ బందోబస్తుపై సీపీ క్షేత్రస్థాయి పరిశీలన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 18:

బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా నగరంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. తెలిపారు. ఆదివారం ఆయన నగరంలోని పలు ప్రధాన ఉత్సవ ప్రాంతాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ఖిల్లా చౌరస్తాలోని బొడ్డమ్మ చెరువు, పులాంగ్ బ్రిడ్జి, మరియు కంటేశ్వర్ దేవాలయం పరిసరాలను సీపీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వేడుకలకు హాజరయ్యే మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రద్దీని నమర్థవంతంగా నియంత్రించాలని సూచించారు. ఉత్సవ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం నిఘా కొనసాగించాలని, షీ టీమ్ బృందాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలంతా సాంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ సంబరాలు జరుపుకునేలా నిజామాబాద్ పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని సీపీ స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణలో ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్మూర్ లో పేదలకు వస్త్రదానం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబరు 18:

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కరుణ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోందని ఆ సంస్థ చైర్మన్ తుమ్మల మహేష్ కుమార్ పేర్కొన్నారు. కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్మూర్ ప్రాంతంలోని పేద ప్రజలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లా డుతూ.. సమాజంలోని నిరుపేదలకు అండగా నిలిచేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని, భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి మౌనమే తదితరులు పాల్గొన్నారు.




### అహ్మదిపూర్‌లో అంబరాన్నంటిన

## సద్దుల బతుకమ్మ సంబరాలు

### - సంప్రదాయబద్ధంగా బతుకమ్మల పేర్చివేత.

### -ఆటపాటలతో సందడిగా పండుగ వేడుకలు



గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని అహ్మదిపూర్ గ్రామంలో మహిళలు, యువతులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా,మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తంగేడు,గునుగు,బంతి,చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో అందంగా అలంకరించారు.అనంతరం గ్రామంలోని ఒకచోట చేరి బతుకమ్మలను మధ్యలో ఉంచి,వాటి చుట్టూ వలయాకారంలో తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడారు.మహిళల ఆటపాటలు, పూల అందాలు గ్రామంలో పండుగ శోభను నింపాయి. చిన్నారులు,యువతులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామ వీధులు సందడిగా మారాయి. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను కొనసాగిస్తూ,మహిళలు ఐకమత్యంతో పండుగను జరుపుకోవడం విశేషంగా నిలిచింది.బతుకమ్మ పాటల్లోని జానపద సాహిత్యం, తెలంగాణ జీవనశైలి,ప్రకృతితో ముడిపడిన సంస్కృతి ప్రతిబింబించాయి. పండుగ సందర్భంగా మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.సద్దుల బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేడుకగా నిలుస్తోంది.ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. అహ్మదిపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి.గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగడంతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు,యువతులు సంప్రదాయబద్ధంగా పాల్గొని బతుకమ్మ పండుగ వైభవాన్ని చాటారు.

## మల్లన్న సాగర్ నిర్వాసితుల పోరాటానికి అయ్యప్ప నగర్ కాలనీవాసుల మద్దతు

### ముంపు గ్రామాల బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు గుండు కాళీ ప్రసాద్,

### ప్రధాన కార్యదర్శి మోతే వీరారెడ్డి డిమాండ్

గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి):

మల్లన్న సాగర్ ప్రాజెక్టు భూ బాధితుడు బండ్ల స్వామి చేపట్టిన వినూత్న నిరసనకు గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప నగర్ కాలనీవాసులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.మల్లన్న సాగర్ ముంపు గ్రామాల నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి,బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు,సీనియర్ అడ్వకేట్ గుండు కాళీ ప్రసాద్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు కారణంగా ప్రభావితమైన ముంపు గ్రామాల నిర్వాసితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. బాధితుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా,వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.స్నేహ హస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు,అయ్యప్ప నగర్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోతే వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలోనైనా మల్లన్న సాగర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం లభించాలని కోరారు. బాధిత కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి,వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.బండ్ల స్వామి చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపిన కాలనీ సభ్యులు.భవిష్యత్తులో మల్లన్న సాగర్ నిర్వాసితుల ఉద్యమాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలుస్తామని మద్దతు ప్రకటించారు. ఉపాధి కోసం గజ్వేల్‌కు వచ్చి అయ్యప్ప నగర్ కాలనీలో నివాసం ఉంటున్న తన నిరసనను గుర్తించి,మద్దతు ప్రకటించిన కాలనీవాసులకు మల్లన్న సాగర్ భూ బాధితుడు బండ్ల స్వామి కృతజ్ఞతలు తెలిపారు.నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న తన పోరాటానికి వివిధ వర్గాల నుంచి మద్దతు లభించడం సంతోషంగా ఉందన్నారు.



## విల్లాలే టార్గెట్.. రూ.35 లక్షలతో ముగ్గురు అరెస్ట్!

### - నిందితులను రిమాండ్ కి తరలించిన మహేశ్వరం పోలీసులు

### - 35 లక్షల నగదు, ఒక సెల్‌ఫోన్, ఒక ఆటోను స్వాధీనం

### - మహేశ్వరం ఎస్ హెచ్ ఓ రాఘవేందర్ రెడ్డి



మహేశ్వరం, అక్టోబరు 18, (ప్రజా కలం)

భారీ రుణాలు ఇప్పిస్తామని, బంగారం పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని నమ్మించి ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను మహేశ్వరం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.35 లక్షల నగదు, ఒక సెల్‌ఫోన్, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. మహేశ్వరం ఎస్ హెచ్ ఓ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విల్లాల ప్రాంతాల్లో నివసించే సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకొని నిందితులు మోసాలకు పాల్పడినట్లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అధిక కమీషన్‌పై భారీ మొత్తంలో రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికి, కోటికి ఐదు లక్షల రూపాయల కమీషన్ తీసుకుంటూ బాధితుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ రుణాలు ఇప్పించకుండా మోసాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.తక్కువ ధరకే బంగారం పెట్టుబడులు పెట్టి భారీ లాభాలు పొందవచ్చంటూ బాధితులను నమ్మించినట్లు పోలీసులు గుర్తించారు. అధిక లాభాల ఆశ చూపిస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 18న ఉదయం సుమారు 9 గంటలకు అత్తాపూర్ చౌరస్తా వద్ద ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా షమీన బేగం, ఫాతిమా, మోహమ్మద్‌లను నిందితులుగా గుర్తించారు. వారి వద్ద నుండి రూ.35,00,000 లక్షల నగదు, ఒక సెల్‌ఫోన్, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అధిక లాభాలు, భారీ రుణాలు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వస్తుందంటూ ఎవరైనా హామీలు ఇస్తే వెంటనే నమ్మవద్దని మహేశ్వరం పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఎచ్ఓ రాఘవేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు. పూర్తిస్థాయిలో విచారించిన తర్వాతే ఆర్థిక లావాదేవీలు జరపాలని, ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మారయ్య, కానిస్టేబుల్స్, వెంకటేష్, రమేష్,మహేష్, దీపికా, శ్యామల,తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలి

### ఎస్ఈ నారాయణ నాయక్

మెదక్ అక్టోబర్ 18 (ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లాలోని అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ట్రాన్స్‌కో ఎస్ఈ నారాయణ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ ట్రాన్స్‌కో డీఈఈ రామేశ్వర్ స్వామి, కొల్చారం ఏఈ అలీ తో కలిసి వ్యవసాయ విద్యుత్ సరఫరాపై ఎస్ఈ నారాయణ నాయక్ తనిఖీ చేపట్టారు. 33/11 కేవీ కొల్చారం మండలం చిన్న ఘనపూర్ సబ్‌స్టేషన్‌తో పాటు మెదక్ సర్కిల్ పరిధిలోని వరిగుంతం 11 కేవీ సబ్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా పరిస్థితులను సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు వారు సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని అంతేకాకుండా రైతులకు నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు.

## బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

మెదక్ జిల్లా రేగోడు అక్టోబర్ 18 ప్రజా కలం ప్రతినిధి

మంత్రి సి.దామోదర రాజనర్సింహ అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఆకర్షణ.. హస్తం గూటికి మక్క వెంకటాపూర్ నాయకులు, దాడి నాగరాజు మరికొందరు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు



ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరరావు, పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మన్నె విజయభాస్కర్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాజేందర్ పాటిల్ ,కో ఆప్షన్ చోటు మియా, ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.దసరా పండుగ తర్వాత గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గ్రామకమిటీల ఎన్నికలను,గ్రామ కార్యకర్తల సమక్షములో ఏకగ్రీవంగా నిర్వహిస్తాము.మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అనుబంధ సంఘాల కమిటీలను ఏకగ్రీవంగా మండల కార్యకర్తల సమక్షములో నియమిస్తామని మండల పార్టీ అధ్యక్షులు తెలియ చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో , మండల నాయకుడు మన్నె నరేందర్, ఏఎంసీ డైరెక్టర్ కలేటి శ్రీధర్ గుప్తా, వెంకటాపూర్ సర్పంచ్ సంగమేశ్వర్, గ్రామ అధ్యక్షులు సంగప్ప ,ఎంఏ పాజిల్ , మక్తా వెంకటాపూర్ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి అండగా బీఆర్ఎస్ నాయకుడు ఎన్.సి. సంతోష్

### పండుగ కానుకగా ఆర్థిక సాయం, నిత్యావసరాల అందజేత

గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు బి. శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎన్.సి.సంతోష్ అండగా నిలిచారు.విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడి,చికిత్స అనంతరం తిరిగి విధుల్లో చేరిన శ్రీనివాస్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న ఆయన మానవతా దృక్పథంతో స్పందించారు.పండుగ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబానికి బియ్యం,నూతన వస్త్రాలతో పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎన్.సి.సంతోష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే కార్మికుల సంక్షేమానికి అధికారులు,పాలకవర్గం ప్రాధాన్యమివ్వాలని కోరారు.విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన కార్మికులకు పూర్తి వైద్య ఖర్చులు భరించి,వారి కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు.కార్మికుల వేతనాలను సకాలంలో,సక్రమంగా చెల్లించాలని మున్సిపల్ పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.





# ఆటపాటలతో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు.

దుబ్బాక ప్రజాకలం అక్టోబర్ 18.


సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గ్రామాల్లోని మహిళలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పండుగ సందడిని నెలకొల్పారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాల్లో ఎటుచూసినా పండుగ వాతావరణం కనిపించగా, మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో సందడి నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతితో మమేకమయ్యే సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా మహిళలు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

# 18వ వార్డులో వైభవంగా దుర్గామాత ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ రవికుమార్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ

గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రజా కలం)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మండపం



భక్తులతో సందడిగా మారింది.యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యుడు కాశమైన సందీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ సీఐ రవికుమార్,ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవ నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

## సంప్రదాయబద్ధంగా బతుకమ్మల పేర్చివేత. ఆటపాటలతో సందడి


గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ లక్ష్మాపూర్ 11వ వార్డులో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కరుణాకర్ ఆధ్వర్యంలో మహిళలు,యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తంగేడు,గునుగు,బంతి,చామంతి తదితర పూలతో బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో అలంకరించి,వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడారు.మహిళల ఆటపాటలు,కోలాటాలతో వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను మహిళలు ఐకమత్యంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వామి,మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి గౌడ్,మాజీ వార్డు సభ్యుడు జూకంటి రాములు,నాయకులు గూడ శ్రీనివాస్‌రెడ్డి,దావత్ శ్రీనివాస్,భూమల్ల పరశురాములు,పోకల ప్రభాకర్,పోకల బాలమల్లు, జూకంటి ప్రభాకర్,దొంతుల ఆంజనేయులు, సందబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సూర్యవంశ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

## గ్రామీణ కళాకారుల ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయం : ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



గజ్వేల్, అక్టోబర్ 17
( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో సూర్యవంశ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గజ్వేల్ పట్టణానికి చెందిన కళాకారులు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన బాలబాలికలు ఎంతోమంది ఉన్నప్పటికీ,తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకునే అవకాశాలు తక్కువగా ఉంటాయని అన్నారు. అలాంటి వారికి వేదిక కల్పిస్తూ ప్రతిభను వెలికితీస్తున్న సూర్యవంశ ఆరెకటిక సంఘం సభ్యులను అభినందించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.ఫైర్ ఫీట్ డాన్స్ స్టూడియోకు చెందిన జి.వవన్ శిక్షణలో కళాకారులు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయుల్లో రాణిస్తూ గజ్వేల్‌కు పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎన్ వీబీ నృత్యాలయానికి చెందిన సర్వాణి,శ్రేయ,గుణ,స్ఫూర్తి ప్రదర్శించిన నృత్యాలను ప్రశంసించారు.వరుసగా మూడు పాటలకు అద్భుతంగా నృత్యాలు ప్రదర్శించడం వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.గత 25 ఏళ్లుగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న సూర్యవంశ ఆరెకటిక సంఘం సభ్యులకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు,సూర్యవంశ ఆరెకటిక సంఘ అధ్యక్షులు కళ్యాణ్ కిషన్,ఉపాధ్యక్షులు జమాల్ పుర్ శ్రీను,జేసీ, కళ్యాణ్ కార్ రమేష్,క్యాషియర్ కిశివాజీ,విఠల్ నందలాల్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## ఎమ్మెల్సీ కోదండరాం.. నేరేడ్‌మెట్ డంపింగ్ యార్డులో ఘనంగా దసరా వేడుకలు



మల్కాజిగిరి, అక్టోబరు 18 (ప్రజా కలం ప్రతినిధి): జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మౌలాలి సర్కిల్ పరిధిలోని నేరేడ్‌మెట్ డంపింగ్ యార్డులో కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంలో కార్మికులు తమ సమస్యలను తెలియజేసేందుకు మార్గం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తామని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి, వారికి న్యాయం జరిగేలా చూడాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రవాణా విభాగం సంఘం అధ్యక్షుడు జహీర్ మాట్లాడుతూ, జీహెచ్ఎంసీలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను కోదండరాం నాయకత్వంలో పరిష్కరించుకోగలిగామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య, మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, జన సమితి నాయకులు నరసయ్య, ప్రవీణ్ ఆర్య, జైపాల్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా కార్మికులు, నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# బతుకమ్మ తెలంగాణ ఆత్మ.

## బహుజన బతుకమ్మ ఒక సాంస్కృతిక ఉద్యమం.

## చెరువులు, కుంటల పునరుద్ధరణతో నీటి ఎద్దడిని నివారించాలి: విమలక్క.

దుబ్బాక ప్రజాకలం అక్టోబర్ 18.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రకృతి పరిరక్షణ, సామాజిక సమానత్వానికి ప్రతిబింబంగా బతుకమ్మను జరుపుకోవాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో నిర్వహించిన బహుజన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.

బహుజన బతుకమ్మ ఒక సాంస్కృతిక ఉద్యమం అనే నినాదంతో ప్రజా సమస్యలపై చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు చెరువులు, కుంటలను పునరుద్ధరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచాలని పిలుపునిచ్చారు. అవినీతి, నిరుద్యోగం, అధిక ధరలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జెన్ జీ యువతకు సంఘీభావంగా నిలవాలని, విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ తదితర దేశాలపై సాగిస్తున్న యుద్ధాలను ఖండిస్తూ, యుద్ధాల వల్ల ఏర్పడుతున్న సంక్షోభాలను నివారించేందుకు ఉద్యమించాలన్నారు. వెలివాడలను తొలివాడలుగా గుర్తించి, ఊరు--వాడ అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని కోరారు. పంచభూతాలను, ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ బహుళజాతి సంస్థల దోపిడీని



అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బతుకమ్మను కేవలం సంప్రదాయ పండుగగా కాకుండా స్వయం సమృద్ధి, గ్రామీణ అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం ప్రజలను చైతన్యపరిచే సాంస్కృతిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ సలహాదారు దరువు అంజన్న, డీసీసీ జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షా రెడ్డి, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, సామాజిక ఉద్యమ నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు రామచంద్రం, ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చేబర్తి యాదగిరి, రాయపోల్ సర్పంచ్ రాజు, సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధం శశికాంత్, టీపీటీఎఫ్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అయ్యగల్ల రవి, పలువురు ప్రజాప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.



# వర్గల్ విద్యా సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు..

## అమ్మవారి ఆశీస్సులు పొందిన హరీశ్‌రావు

గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్యా సరస్వతి అమ్మవారిని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు తన సతీమణితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, ములుగు మండలం ఫాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి,గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగ రావు,మార్కుంటి కనకయ్య పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసీఆర్‌పై తప్పుడు ప్రచారాన్ని సహించం

## - వెలుగు దినపత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

## - రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి: వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై ఫామ్‌హౌస్ పేరిట తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారంటూ గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు వెలుగు దినపత్రికలో వచ్చిన వార్తలను ఆయన ఖండిస్తూ,పత్రిక యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,కేసీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడిన ఆయన, అభివృద్ధి, సంక్షేమ హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని కోరారు.కేసీఆర్ కుటుంబంపై నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించేలా కథనాలు రాయడం సరికాదని వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు.పత్రికలు,టీవీ ఛానళ్లు ఎవరి మెప్పు కోసమో కాకుండా వాస్తవాలను ప్రజలకు అందించాలని సూచించారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగిందని, ప్రస్తుత ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు.ఎర్రవల్లి ఫామ్‌హౌస్,పాండవుల చెరువు అంశాలపై మాట్లాడుతూ,ఎర్రవల్లిలో పాండవుల చెరువు లేదని,అది గజ్వేల్‌లో ఉందని తెలిపారు.సర్వే నంబర్ 325లోని 388 ఎకరాల భూమిని రైతులు సాగు చేసుకుంటున్నారని పేర్కొంటూ,భూముల హద్దులు,వివరాలను స్పష్టంగా పరిశీలించకుండా కథనాలు ప్రచురించడం సరికాదని అన్నారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ప్రభుత్వ భూమి లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారని వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారాన్ని మానుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు.కేసీఆర్‌తో పాటు తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి


## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ , అక్టోబర్ 18 (ప్రజా కలం):

దేవీ నవరాత్రి దసరా ఉత్సవాల్లో భాగంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ, కాటేదాన్ టీఎన్జీఓస్ కాలనీతో పాటు పలు కాలనీల్లో ప్రతిష్ఠించిన అమ్మవారి మండపాలను తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.

అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, రావుల భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, నర్సిరెడ్డి రమేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, అడికె శివ, అంజమ్మ రాజేష్, రవి, నిఖిల్, కార్తీక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆనంద్‌బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో సాలగ్రామమూర్తి ప్రథమ వార్షికోత్సవం

**విశేష అభిషేకాలు, లక్ష తులసి అర్చనలో పాల్గొన్న భక్తులు**



మల్కాజిగిరి, అక్టోబరు 18 (ప్రజా కలం ప్రతినిధి):

సనాతన హైందవ ధర్మంలో సాలగ్రామానికి అత్యంత పవిత్రమైన స్థానం ఉందని, సాలగ్రామం సాక్షాత్తు మహావిష్ణువు స్వరూపమని అర్చకులు తెలిపారు. నిత్యం సాలగ్రామ దర్శనం, నమస్కారం, అర్చన చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుందని, సాలగ్రామ అర్చన సకల యజ్ఞాలు చేసిన పుణ్యఫలాన్ని అందిస్తుందని వివరించారు.

మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కొలువైన అత్యంత పెద్దదైన హిరణ్యగర్భ మహా నారాయణ సాలగ్రామమూర్తి ఆలయానికి విచ్చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం ప్రథమ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి సాలగ్రామమూర్తికి విశేష పంచామృత, ఫలోదక, చందన, హరిద్రాది, కుంకుమోదక అభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం విశేష లక్ష తులసి అర్చన, నివేదన తదితర పూజా కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు.

ఈ సందర్భంగా అర్చకులు సాలగ్రామమూర్తి విశిష్టతను భక్తులకు వివరించారు. సాలగ్రామం కొలువైన ప్రదేశం అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. ఆలయంలో కొలువైన హిరణ్యగర్భ మహా నారాయణ సాలగ్రామమూర్తిని దర్శించుకోవడం భక్తుల అదృష్టమని తెలిపారు.

ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబాయి వెంకటరమణాచార్యులు పూజా కార్యక్రమాలను అద్భుతంగా తీర్చిదిద్దగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. ఆలయ అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంవీఎస్ఆర్ కళాశాల ప్రమాదంపై దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

**భద్రతా చర్యలు పక్కాగా పాటించాలి**

**: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**



మహేశ్వరం, అక్టోబరు 18 (ప్రజాకలం):

ఎంవీఎస్ఆర్ కళాశాలలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసిందని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. ఈ దుర్ఘటనపై ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వారికి మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

**భద్రతకు ప్రాధాన్యం**

విద్యాసంస్థల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పారిజాత నర్సింహారెడ్డి సూచించారు. అగ్నిప్రమాద నివారణకు అవసరమైన పరికరాలు, భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల ప్రాణరక్షణకు కళాశాల యాజమాన్యాలు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు.


## పేదల ఇళ్ల కూల్చివేతపై ప్రశ్నిస్తే విమర్శలా?

**- పుట్ట మధుపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి**

**- బీఆర్ఎస్ నాయకుడు ఇనుముల సతీష్**

మల్హార్, అక్టోబర్ 18 ప్రజాకలం

శాత్రాజ్‌పల్లిలో పేదల ఇళ్ల కూల్చివేత బాధితులను పరామర్శించి, వారి పక్షాన మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌పై కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు ఇనుముల సతీష్ అన్నారు. ఆదివారం కొయ్యూరులో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను ఖండించారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి పేదల ఇళ్లను కూల్చివేస్తే బాధితుల తరఫున ప్రశ్నించడం తప్పా అని నిలదీశారు. బాధితులకు అండగా నిలవాల్సిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మౌనంగా ఉండటమేంటని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై అధికార పార్టీని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు.పుట్ట మధుకర్‌పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, శాత్రాజ్‌పల్లి బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శనిగరం రమేష్, భద్రపు సమ్మయ్య, చంద్రకళ, శ్రీశైలం, రాము, వినయ్, అరుణ్, లచ్చయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పూల పండుగలో

# నందిగామ పల్లె కళకళ..

**- పోటెత్తిన మహిళా లోకం.. పూల పండుగకు కొత్త కళ..**

**- మంగ్లీ ఆటపాటలతో దద్దరిల్లిన నందిగామ..**

**- పచ్చని పరుపుతో చెరువు కట్ట వరకు ప్రత్యేక ఏర్పాట్లు..**

**- సర్పంచ్ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు..**



పటాన్‌చేరు, అక్టోబర్ 18 (ప్రజా కలం) ప్రతినిధి

పల్లె పొలిమేరల్లో పూల పరిమళం..ఊరంతా పాటల హోరు.. ప్రముఖ గాయని మంగ్లీ ఆటపాటలు, మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో పటాన్‌చేరు మండలం నందిగామ గ్రామం పూల పండుగ శోభతో మురిసిపోయింది. స్థానిక సర్పంచ్ ఎల్లగొని విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి..

**పోటెత్తిన మహిళా లోకం..**

గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సంప్రదాయ పాటలు పాడుతూ, చప్పట్లతో లయబద్ధంగా ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి..

**మంగ్లీ రాకతో రెట్టింపైన ఉత్సాహం..**

ఈ వేడుకలకు ప్రముఖ గాయని మంగ్లీ, జంగిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంగ్లీ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, తనదైన శైలిలో పాటలు పాడుతూ సందడి చేశారు. ఆమె పాటలకు అనుగుణంగా మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడటంతో ఊరంతా పండుగ శోభ సంతరించుకుంది. అభిమాన గాయనిని దగ్గరగా చూసిన ఆనందంతో మహిళలు, యువకులు ఆమెతో ఫొటోలు దిగేందుకు పోటీపడటంతో సందడి మరింత పెరిగింది..

**పచ్చని పరుపుతో ప్రత్యేక ఏర్పాట్లు..**

గ్రామ ప్రధాన కూడలిలోని హనుమాన్ మందిరం నుంచి చెరువు కట్ట వరకు మహిళలు బతుకమ్మలతో సౌకర్యంగా నడిచేందుకు ప్రత్యేకంగా పచ్చని పరుపు ఏర్పాటు చేయడం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటలు ఆడి, గౌరమ్మకు వీడ్కోలు పలుకుతూ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. వేడుకలకు అవసరమైన సదుపాయాలన్నింటినీ సర్పంచ్ విక్రమ్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేశారు..

**అందరి పండుగ.. అందరి భాగస్వామ్యం..**

ఈ సందర్భంగా సర్పంచ్ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామస్తులందరి భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామస్తుల సహకారంతో భవిష్యత్తులోనూ అన్ని వేడుకలను మరింత ఘనంగా, వైభవంగా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు..

**ప్రముఖుల హాజరు..**

ఈ కార్యక్రమంలో పటాన్‌చేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, ఉపసర్పంచ్ గోరే మియా, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## సాకి చెరువుపై బతుకమ్మ హోరు..

**- వేలాదిమంది మహిళలతో పటాన్‌చెరులో పూల పండుగ సందడి..**

**- ఆరు గంటలపాటు అంగరంగ వైభవంగా సంబరాలు..**

**- విజేతలకు రూ.50 వేల నగదు, పట్టు చీరల బహూకరణ..**

**- రచ్చ రవి బృందం ప్రదర్శనలతో హోరెత్తిన వేడుకలు..**



పటాన్‌చెరు,
అక్టోబర్ 18 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని చాటిచెబుతూ పటాన్‌చెరులో సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాకి చెరువు కట్టపై నిర్వహించిన సంబరాలకు వేలాదిమంది మహిళలు తరలివచ్చారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, జానపద గీతాలు ఆలపిస్తూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన వేడుకలు రాత్రి 11 గంటల వరకు అంగరంగ వైభవంగా కొనసాగాయి..

**ప్రజల ప్రేమాభిమానాలు మరువలేను..**

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమిస్తూ, పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆశీస్సులతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం గర్వకారణమని, పటాన్‌చెరు ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలను జీవితాంతం మరువలేనని పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు..

**రచ్చ రవి బృందం ప్రదర్శనలతో సందడి..**

ప్రముఖ నటుడు, హాస్య కళాకారుడు రచ్చ రవి బృందం నిర్వహించిన వినోదభరిత ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కాజిపల్లి భరత్ ఆధ్వర్యంలో బతుకమ్మ పాటలు, జానపద సంగీత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి..

**విజేతలకు నగదు బహుమతులు, పట్టు చీరలు..**

ఉత్తమ బతుకమ్మల పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేల నగదుతో పాటు పట్టు చీరలను అందజేశారు. మరో 15 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులు, పట్టు చీరలు పంపిణీ చేశారు..

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు..**

ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఆయన కుమార్తె, కోడలు, మనుమరాళ్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సంబరాల్లో పాల్గొన్నారు. పూల పరిమళాలు, పాటలు, నృత్యాలతో సాకి చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది.

పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలతో పటాన్‌చెరు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని మరోసారి చాటిచెప్పింది..

## మహేశ్వరం శివగంగ ఆలయంలో బతుకమ్మ సంబరాలు

**- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ - ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్**

మహేశ్వరం, అక్టోబర్ 18 (ప్రజా కలం):

మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి స్వామి దేవస్థానంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.శరన్నవరాత్రి ఉత్సవాల చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ సందర్భంగా మహేశ్వరం పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి వందలాది మంది మహిళలు ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలను ఆలయ ప్రాంగణంలో పేర్చి, చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు.

"బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ మహిళలు ఉత్సాహంగా ఆడిపాడారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఈ వేడుకలో పాల్గొన్నారు. అత్యంత అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సద్దుల బతుకమ్మకు వాయినం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోర్ల రమేష్, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,Telangana -503001
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com